

అమ్మవారికి బోనం సమర్పిస్తున్న భక్తురాలు



పూజలందుకుంటున్న దుర్గామాత



జాతరలో బొమ్మలు కొనుగోలు చేస్తున్న భక్తులు





నాగదేవతకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

# క్వారీ కోలాహలం

- వైభవంగా జాతర ● వేలాదిగా భక్తుల రాక
- దుర్గామాతకు మొక్కులు ● వాహనాలకు ప్రత్యేక పూజలు
- దర్శించుకున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు, ప్రజాప్రతినిధులు
- సహపంక్తి భోజనాలు ● పోలీసుల భారీ బందోబస్తు

హాజీపూర్, జూలై 9 : మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ఎంసీసీ క్వారీ జాతర ఆదివారం వైభవంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే భక్తుల రాక మొదలు కాగా.. పది గంటల తర్వాత భక్తుల తాకిడి ఎక్కువైంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాలీల్లో తరలివచ్చి దుర్గాదేవితో పాటు నాగదేవతకు మొక్కులు తీర్చుకున్నారు. తమ కుటుంబాలను సల్లంగా సూడు తల్లీ.. అని వేడుకున్నారు. వాహనాలకు ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. అనంతరం అక్కడే సామూహిక భోజనాలు చేశారు. మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సందెల వెంకటేశ్, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీవో వేణు, ఆలయ చైర్‌పర్సన్, బీఆర్ఎస్, వివిధ పార్టీల నాయకులు దుర్గాదేవిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే జాతరంతా తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. మంచిర్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా తాగు నీరు సరఫరా చేశారు.



కోడితో మొక్కు చెల్లించుకుంటున్న భక్తురాలు



వాహనాల ద్వారా జాతరకు వస్తున్న భక్తులు



జాతర ప్రాంతంలో భక్తుల సందడి



ఆలయం ఎదుట భక్తులు



మొక్కులు చెల్లించుకుంటున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీవో వేణు



క్వారీలో సామూహిక భోజనాలు చేస్తున్న భక్తులు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



జాతరలో పోలీసుల బందోబస్తు



మొక్కులు చెల్లించుకుంటున్న ఎంసీసీ ఆలయ చైర్‌పర్సన్